# సంకల్పం..సేవా బలగం

అవసాన దశలో నిస్సహాయ స్థితిలో ఉన్న పండుటాకులు కొందరు.. మంచానికే పరిమితమైన వారు మరి కొందరు.. ప్రమాదాల్లో దివ్యాంగులైన వారు ఇంకొందరు.. భర్తను పోగొట్టుకున్న వారు.. అనారోగ్యంతో బాధపడుతున్న వారు.. ఇలా ఎందరికో.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నీ తానే అయ్యారు. పెద్ద కొడుకులా.. కుటుంబ పెద్దలా అక్కున చేర్చుకున్నారు.. ప్రతి నెలా ఒకటో తేదీనే ఇంటి తలుపుతట్టి ఠంఛన్‌గా పింఛన్ అందేలా చూస్తున్నారు. ప్రతి ఇంటా సంతోషం పంచి.. మా అందరి సంక్షేమం చూస్తున్న జగన్‌మోహన్‌రెడ్డిని రానున్న ఎన్నికల్లో ఆశీర్వదిస్తామని లబ్ధిదారులందరూ ఆనందంగా చెప్తున్నారు.

– కళ్యాణదుర్గం/రాయదుర్గం/టౌన్/ ఉరవకొండ:



ఇదిగో ఇక్కడ కనిపిస్తున్న ఈయన పేరు హరిజన చౌడప్ప. కళ్యాణదుర్గం మండలం భట్టువానిపల్లి గ్రామం. కొన్ని నెలలుగా లేవలేని స్థితిలో మంచానికే పరిమితమయ్యాడు.



వృద్ధుడి ఇంటిని మ్యాపింగ్ చేసిన వలంటీర్ మహాలక్ష్మి ప్రతి నెలా 1వ తేదీనే ఉదయమే చౌడప్ప ఇంటికి వెళ్లి రూ.3 వేలు పింఛన్ అందిస్తోంది. లేవలేని స్థితిలో ఉన్న నాకు వలంటీరే దిక్కుగా మారారని, ఇంటి వద్దకు వచ్చి పింఛన్ అందించడం సంతోషంగా ఉందని వృద్ధుడు చెప్తున్నాడు.

**ఇంటి వద్దే పింఛన్ ఇస్తున్నారు..**



ప్రతి నెలా ఒకటోతేదీన ఇంటి వద్దకే వలంటీరు వచ్చి పింఛను ఇవ్వడం చాలా సంతోషంగా ఉంది. గత ప్రభుత్వ హయాంలో రచ్చకట్ట వద్దనో, పంచాయతీ కార్యాలయం వద్దనో రోజంతా పడిగాపులు కాసేవాళ్లం. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకొచ్చాక మాకు ఆ కష్టాలు తీరాయి. వలంటీర్లే నేరుగా మా ఇంటి వద్దకు వచ్చి పింఛను ఇస్తున్నారు.

– ముదిగల్లు సవారప్ప, దివ్యాంగుడు, బోరంపల్లి



• ఈ చిత్రంలో కనిపిస్తున్న ఈమె పేరు ఎస్. రాధ. రాయదుర్గం పట్టణంలోని 32వార్డు, వాల్మీకి నగర్‌లో నివాసం ఉంటోంది. ఈమె భర్త రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా, అత్తావారి ఇంట్లోనే ఉంటోంది. కూలికెళ్లి కుటుంబానికి ఆసరాగా ఉంటోంది. ఇద్దరు కుమారులు ఉన్నారు. రేషన్‌కార్డు కూడా లేకపోవడంతో దిక్కుతోచని స్థితిలో ఉండగా వలంటీర్ మహమ్మద్ ఇస్మాయిల్ రేషన్‌కార్డు కోసం దరఖాస్తు చేశాడు. వితంతు పింఛన్ కూడా మంజూరయ్యింది. పిల్లల చదువుకు అమ్మ ఒడి ఆసరాగా ఉందని, ఇదంతా జగనన్న ప్రభుత్వం చలువేనని ఆమె చెప్తోంది. ప్రభుత్వానికి రుణ పడి ఉంటానంటోంది.

# పార్టీలన్నీ ఏకమైనా జగనన్నకే ప్రజామద్దతు

• ఎంపీ, సమన్వయకర్త తలారి రంగయ్య

**కంబదూరు:** రాష్ట్రంలోని పార్టీలన్నీ ఏకమైనా మళ్లీ ప్రజల మద్దతు జగనన్నకేనని, మళ్లీ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వమే అధికారంలోకొస్తుందని ఎంపీ, కళ్యాణదుర్గం నియోజకవర్గ సమన్వయకర్త తలారి రంగయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని అండేపల్లి, మంద, కుర్లపల్లి, జెల్లిపల్లి, ఒంటారెడ్డిపల్లి, కోటగుడ్డం, మధ్యాహ్నం కంబదూరు, కొత్తపల్లి, జెక్కిరెడ్డిపల్లి, ఓబుగానిపల్లి, తిమ్మాపురం, ఎర్రబండ,గుద్దెళ్ల, మర్రిమాకులపల్లి గ్రామాల్లో ఆయన ఆత్మీయ పలకరింపు కార్యక్రమం నిర్వహించారు.

**అభివృద్ధి, సంక్షేమానికి ప్రాధాన్యత..**

అభివృద్ధి, సంక్షేమానికి తమ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని ఎంపీ అన్నారు. ఎంపీ నిధుల కింద మంజూరైన అభివృద్ధి పనులను ఎంపీ ప్రారంభించారు. స్థానిక వైకేపీ కార్యాలయంలో మరుగుదొడ్ల నిర్మాణాలకు ఆయన భూమి పూజ చేసి, పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి బోయ తిప్పేస్వామి, రాష్ట్ర జానపద, సృజనాత్మక అకాడమీ డైరెక్టర్ బాబురెడ్డి, జెడ్పీటీసీ గుద్దెళ్ల నాగరాజు, బీసీ, రైతు విభాగాల జిల్లా ప్రధాన కార్యదర్శులు గోవింద్, కదిరిదేవరపల్లి హనుమంతరాయుడు, కన్వీనర్ బాలరాజు, సచివాలయ మండల కన్వీనర్ సాకే గంగాధర్, జిల్లా కమిటీ సభ్యులు నీలి శంకరప్ప, వైస్ ఎంపీపీలు బీమేష్, తిమ్మరెడ్డి,నాయకులు తిమ్మరాయుడు, దొణస్వామి, చందన శివాజీ, డాక్టర్ బొమ్మయ్య, హరినాథ్, లింగమూర్తి, ఎంపీటీసీలు మీసేవ కుమార్, బసప్ప, మల్లేష్, సోమశేఖర్, ఈరన్న, సర్పంచ్‌లు సంధ్య, విద్యార్థి విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి ధనరాజ్ తదితరులు పాల్గొన్నారు.



కంబదూరులో వైఎస్సార్‌సీపీలోకి చేరిన వారికి పార్టీ కండువా వేస్తున్న ఎంపీ తలారి రంగయ్య



శెట్టూరు మండలం కంబాలపల్లిలో పార్టీ కండువా కప్పుతున్న ఎంపీ తలారి రంగయ్య

**టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిక**

**కంబదూరు:** ఎర్రబండకు చెందిన టీడీపీ నాయకుడు గుజ్జుల తిమ్మరాజు తన కుటుంబ సభ్యులతో కలిసి వైఎస్సార్‌సీపీలో చేరారు. శుక్రవారం స్థానిక సర్పంచ్ సంధ్య, వైఎస్సార్‌సీపీ నాయకుడు హరినాథ్ ఆధ్వర్యంలో ఎంపీ, నియోజకవర్గ సమన్వయకర్త తలారి రంగయ్య సమక్షంలో వైఎస్సార్‌సీపీ తీర్థాన్ని పుచ్చుకున్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ కళ్యాణదుర్గం సీనియర్ నాయకుడు బిక్కి హరి, కామక్కపల్లి మల్లి, పరందామరెడ్డి, నూతిమడుగు రాము, విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి షేక్షావలి, మంద నరసింహప్ప తదితరులు పాల్గొన్నారు.

**16 కుటుంబాలు చేరిక**

**శెట్టూరు:** కంబాలపల్లిలో టీడీపీ నుంచి 16 కుటుంబాలకు చెందిన నాయకులు ఎంపీ తలారి రంగయ్య సమక్షంలో వైఎస్సార్‌సీపీలో శుక్రవారం చేరారు. రామచంద్ర, విరుపాక్షి, చిక్కమ్మ, ఈరక్క, పవన్, ఈరన్న, సరోజమ్మ, విరుపాక్షి, అనితమ్మ, బాగురప్ప, సన్నప్ప, బాగురయ్య, మద్దలీరప్ప, గోవిందప్ప, కృష్ణమూర్తి, చిత్తయ్య వైఎస్సార్‌సీపీలో చేరారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి తిప్పేస్వామి, జెడ్పీటీసీ మంజునాథ, కన్వీనర్ శివన్న యాదవ్, జేసీఎస్ కన్వీనర్ తిమ్మరాజు, మాజీ మండల కన్వీనర్ సోమనాథ రెడ్డి, సర్పంచ్ వన్నూరు స్వామి, నాయకులు రామకృష్ణ, ఎమ్మెస్ రాయుడు, తిప్పేస్వామి, ముత్యాలు, హిమాంవలీ పాల్గొన్నారు.

**పార్టీ విజయానికి కృషి చేయండి**

**శెట్టూరు:** త్వరలో ఎన్నికలు జరగబోతున్నాయని, పార్టీ గెలుపునకు ప్రతి కార్యకర్త, నాయకులు కృషి చేయాలని జెడ్పీటీసీ మంజునాథ, జేసీఎస్ కన్వీనర్ తిమ్మరాజు, కోరారు. శుక్రవారం అయ్యగార్లపల్లి, లక్ష్మంపల్లి, కనుకూరు, మాకోడికి గ్రామాల్లో కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో మాజీ మండల కన్వీనర్ సోమనాథరెడ్డి, వైస్ ఎంపీపీ ముత్యాలు, నాయకులు పోస్ట్ రామకృష్ణ, మంజునాథ రెడ్డి, సర్పంచులు సత్యనారాయణ రెడ్డి, వన్నూరు స్వామి, వెంటేశులు, ఎంపీటీసీ మల్లేష్, ప్రష్టో తదితరులు పాల్గొన్నారు.

# అక్కచెల్లెమ్మలకు సీఎం జగన్ అండ

• మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి, జెడ్పీచైర్మన్ గిరిజమ్మ

**వజ్రకరూరు:** అనేక ఏళ్లుగా అసైన్‌మెంట్ భూములు సాగు చేస్తున్న పేద అక్కచెల్లెమ్మలకు హక్కులు కల్పిస్తూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అండగా నిలిచారని ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ సమన్వయకర్త వై.విశ్వేశ్వరరెడ్డి , జెడ్పీచైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని మినీ కళ్యాణమండపంలో భూమిలేని నిరుపేద అక్కచెల్లెమ్మలకు అసైన్‌మెంట్ పట్టాల పంపిణీ చేశారు. మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వర రెడ్డి, జెడ్పీచైర్మన్ బోయ గిరిజమ్మ తదితరులు హాజరయ్యారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన నిరుపేద అక్కచెల్లెమ్మలకు అసైన్‌మెంట్ పట్టాలను అందించారు. అనంతరం విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకొచ్చిన తర్వాత పెండింగ్, చుక్కల భూములు, వివాదాల్లో ఉన్న భూములన్నింటినీ పరిష్కరించినట్లు తెలి పారు. అనంతరం జెడ్పీచైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికలు దగ్గరపడటంతో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు మోసపూరిత హామీలతో ప్రజల ముందుకు వస్తున్నారన్నారు. టీడీపీ పాలనలో కేవలం పచ్చచొక్కాలు వేసుకున్న వారికి మాత్రమే పథకాలు అందాయన్నారు.జగన్ పాలనలో అర్హతే ప్రామాణికంగా అందరికీ వర్తించాయన్నారు. రాబోవు ఎన్నికల్లో వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి అండగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి వెంకటరెడ్డి, మండల పార్టీ కన్వీనర్ సోమశేఖర్‌రెడ్డి, వజ్రకరూరు సర్పంచు మోనాలిసా, ఎంపీపీ రమావత్ దేవి, వైస్ ఎంపీపీ సుంకమ్మ, బీసీ సెల్ కార్యదర్శులు వశికెర రమేష్, డిష్‌సురేష్, జేసీఎస్ కన్వీనర్ ఉస్మాన్, ఎంఎల్‌ఓ తేజేశ్వరరెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ వెంకటేశ్వరరెడ్డి, మండల కార్యదర్శి నల్లబోతులరాజు, గ్రామ కమిటీ అధ్యక్షుడు రవికాంతరెడ్డి, మండ ల సర్పంచులు కురుబ తిరకమ్మ, కమలమ్మ, డిప్యూటీ తహసీల్దార్ చంద్రశేఖర్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



వజ్రకరూరులో జరిగిన కార్యక్రమానికి హాజరైన లబ్ధిదారులు తదితరులు



వజ్రకరూరులో భూమి పట్టాలు అందిస్తున్న మాజీ ఎమ్మెల్యే వై.విశ్వ, గిరిజమ్మ తదితరులు

**ఉప సర్పంచుకు పరామర్శ**

మండల కేంద్రంలో శుక్రవారం ఉపసర్పంచు మధుసూదన్‌రెడ్డిని మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇన్‌చార్జ్ వై.విశ్వేశ్వరరెడ్డి, అనంతపురం పార్లమెంట్ సమన్వయకర్త శంకర్‌నారాయణ తదితరులు శుక్రవారం పరామర్శించారు. ఇటీవల ఉపసర్పంచు మధుసూదన్‌రెడ్డి గుండె సంబంధిత శస్త్ర చికిత్స చేయించుకున్నారు. అనంతరం వారు ఉప సర్పంచును పరామర్శించి, ఆరోగ్య విషయాలు అడిగి తెలుసుకున్నారు. సర్పంచు మోనాలిసా, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**నేడు ఇంటింటికీ మన విశ్వన్న**

మండలంలోని పందికుంటలో శనివారం ఇంటింటికీ మన విశ్వన్న కార్యక్రమం జరుగుతున్నట్లు మండల పార్టీ కన్వీనర్ సోమశేఖర్‌రెడ్డి, సర్పంచు ఉమామహేశ్వరి, ఎస్‌పీఓ చైర్మన్ అమర్‌నాథ్, నాయకులు హిమవంత్‌రాజు, రత్నశేఖర్, మీసాల సుంకన్న, వెంకట్రామిరెడ్డి తదితరులు శుక్రవారం తెలిపారు.

**అభివృద్ధి, సంక్షేమం జగన్‌తోనే సాధ్యం**

**వజ్రకరూరు:** ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన దేశానికే ఆదర్శమని, అభివృద్ధి, సంక్షేమం జగన్‌తోనే సాధ్యమని మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇన్‌చార్జ్ వై.విశ్వేశ్వరరెడ్డి, అనంతపురం పార్లమెంట్ సమన్వయకర్త శంకర్‌నారాయణ, జెడ్పీచైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ అన్నారు. శుక్రవారం మండలంలోని తట్రకల్లు, ఎస్ఎస్‌పీతండా గ్రామాల్లో రూ.18 లక్షల జెడ్పీనిధులతో తాగునీటి పైప్‌లైన్ నిర్మాణ పనులకు భూమిపూజ చేశారు. వారు మాట్లాడుతూ ఉరవకొండ ప్రాంతంలో రూ. 40 కోట్లతో ఇంటింటికీ తాగునీరు అందించడానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో రైతువిభాగం రాష్ట్ర కార్యదర్శి వెంకటరెడ్డి, జెడ్పీటీసీ వశికెర తేజేశ్వరి, ఎంపీపీ రమావత్‌దేవి, పీఏసీఎస్ చైర్మన్ సుధీర్‌రెడ్డి, మండల కన్వీనర్ సోమశేఖర్‌రెడ్డి, ఎస్ఎస్‌పీ తండా సర్పంచు కవితాబాయి, బీసీ సెల్ కార్యదర్శులు వశికెర రమేష్, వీరభద్రగౌడ్, భాస్కర్, ఎంపీటీసీ రామకృష్ణ, ఎస్టీ సెల్ నాయకుడు సుంక్యా నాయక్, వైఎస్సార్‌సీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న పాలనలోనే వెలుగులు

• కణేకల్లులో వైఎస్సార్‌సీపీ భారీ ర్యాలీ

**కణేకల్లు:** జగనన్న పాలనలోనే పేదల జీవితాల్లో వెలుగులు నిండాయని నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి, అనంతపురం పార్లమెంటు నియోజకవర్గ సమన్వయకర్త మాలగుండ్ల శంకరనారాయణ తెలిపారు. కణేకల్లులో శుక్రవారం వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ జరిగింది. రామనగర్‌లోని అంబేడ్కర్ సర్కిల్ నుంచి దిగువవీధి వరకు, అక్కడి నుంచి కరెంటు ఆఫీసు వరకు బైక్ ర్యాలీ కొనసాగింది. అంబేడ్కర్, వైఎస్సార్ విగ్రహాలకు పూలమాల వేసి, నివాళులర్పించారు.అనంతరం దిగువవీధిలో సభనుద్దేశించి మెట్టు మాట్లాడారు. మంచిచేసే జగనన్నను మళ్లీ సీఎం చేసుకునేందుకు ప్రజలంతా సిద్ధంగా ఉన్నారన్నారు. టీడీపీ అధినేత చంద్రబాబు చెప్పే కల్లిబొల్లి మాటలను ఎవరూ నమ్మే పరిస్థితుల్లో లేరన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మెట్టు గోవిందరెడ్డి .చిత్రంలో శంకరనారాయణ

**ఎన్ని హామీలు నెరవేర్చావ్ బాబూ...?**

2014 ఎన్నికల్లో అధికార దాహం కోసం టీడీపీ అధినేత చంద్రబాబు 650 హామీలతో ప్రజలను నమ్మించి, అధికారాన్ని చేజిక్కించుకున్నారని, అనంతపురం పార్లమెంటు నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త మాలగుండ్ల శంకరనారాయణ మండిపడ్డారు. 650 హామీల్లో ఎన్ని హామీలు నెరవేర్చావో? ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి 2019 ఎన్నికల్లో ఇచ్చిన హామీలతోపాటు ఇవ్వని హామీలను సైతం అమలు చేశారన్నారు. జగనన్న ఇస్తున్న పథకాలు గతంలో అధికారంలో ఉన్న చంద్రబాబు ఎందుకివ్వలేదో ఒక్కసారి ఆలోచించాలని ప్రజలకు సూచించారు. కార్యక్రమంలో రాయదుర్గం నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఎన్నికల పరిశీలకుడు పామిడి వీరాంజనేయులు, రాష్ట్ర వైఎస్సార్‌సీపీ రైతు విభాగం ప్రధాన కార్యదర్శి గౌని ఉపేంద్రరెడ్డి, వైఎస్సార్‌సీపీ యువనేత మెట్టు విశ్వనాథ్‌రెడ్డి, మార్కెట్‌యార్డు చైర్మన్ భోజరాజనాయక్, జెడ్పీ సభ్యురాలు డి.పద్మావతి, మాజీ ఎంపీపీ ఆలేరి రాజగోపాల్‌రెడ్డి, జెడ్పీ మాజీ సభ్యులు పాటిల్ నాగిరెడ్డి, పీఏసీఎస్ అధ్యక్షుడు పైనేటి తిమ్మప్పచౌదరి, కణేకల్లు మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ ఆలూరు చిక్కన్న, పట్టణ కన్వీనర్ టీ.కేశవరెడ్డి, మార్కెట్ యార్డు మాజీ చైర్‌పర్సన్ ఉషారాణి, వైఎస్సార్‌సీపీ నాయకులు పాటిల్ చెన్నకేశవ రెడ్డి, కోకుర్తి జయ రామిరెడ్డి, యంద్ర కాయల వన్నూరప్ప, సాధత్, పాటిల్ రవీంద్రారెడ్డి, మారెంపల్లి మారెన్న, అదిసద్గురు చంద్రశేఖర్ రెడ్డి, హళ్లి నాగరాజు, ఆర్కే బద్రీ, డాక్టర్ సోమన్న, ఎంసీహెచ్ రాజ్ కుమార్, చంద్రశేఖరరెడ్డి, రామాంజనేయులు, ఈశ్వర్‌రెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.



జనసంద్రమైన కణేకల్లులోని వైఎస్సార్ సర్కిల్

**బైక్ ర్యాలీ సక్సెస్**

రాయదుర్గం నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి విజయానికి సంకల్పయాత్ర పేరుతో శుక్రవారం వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో నిర్వహించిన భారీ బైక్ ర్యాలీ విజయవంతమైంది. మండలంలోని అన్ని గ్రామాల నుంచి జగనన్న అభిమానులు, వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు స్వచ్ఛందంగా బైక్ ర్యాలీకి తరలివచ్చారు. దాదాపు వెయ్యికి పైగా బైక్‌ల్లో కార్యకర్తలు ర్యాలీ చేశారు. సాయంకాలం 4 గంటలకు రామనగర్‌లోని అంబేడ్కర్ సర్కిల్ నుంచి ప్రారంభమైన ర్యాలీ.. కరెంటు ఆఫీసు, బస్టాండ్ మీదుగా దిగువవీధికి చేరింది. అందరి నోటా.. 'జై జగన్... జై జై జగన్.. అనే నినాదంతో హోరెత్తించారు. వైఎస్సార్‌సీపీ సమన్వయ కర్త మెట్టు, పార్లమెంటు సమన్వయ కర్త మాలగుండ్ల శంకరనారాయణ, పామిడి వీరాంజనేయులు ప్రచార రథం ఎక్కి జనానికి అభివాదం చేస్తూ 'ఫ్యాన్' గుర్తుకు ఓటేయాలని ప్రజలకు కోరారు. ఈ బైక్ ర్యాలీ వైఎస్సార్‌సీపీ శ్రేణుల్లో నూతనోత్సాహం నింపింది.

**నేడు 28,29,30,31 వార్డుల్లో మెట్టు గోవింద రెడ్డి పర్యటన**

**రాయదుర్గంటౌన్:** పట్టణంలోని 28,29,30,31 వార్డుల్లో శనివారం నియోజకవర్గ సమన్వకర్త మెట్టు గోవిందరెడ్డి ఇంటింటికి వైఎస్సార్ సీపీ కార్యక్రమం నిర్వహించనున్నట్లు పార్టీ పట్టణ కన్వీనర్ అరవా శివప్ప తెలిపారు. ఉదయం 7 గంటల నుంచి 28,29 వార్డుల్లో, మధ్యాహ్నం 3 గంటల నుంచి 30,31 వార్డుల్లో పర్యటన ఉంటుందన్నారు.

## జగనన్న లేఔట్ పరిశీలన

**రాయదుర్గం:** పట్టణంలోని మల్లాపురం–1 జగనన్న లేఔట్ ను శుక్రవారం విజయవాడ క్వాలిటీ కంట్రోల్ టెక్నికల్ అధికారి మోహన్ పరిశీలించారు. హౌసింగ్ ఈఈ శైలజ, డీఈ రంగస్వామియాదవ్, మున్సిపల్ కమిషనర్ కిశోర్, ఏఈ జయచంద్రలతో కలసి ఇళ్ల నాణ్యతను తనిఖీ చేశారు. అనంతరం వారు మాట్లాడారు. కాలనీలోని హిమజ్యోతి అనే లబ్ధిదారులు ఇంటిని ఓ కాంట్రాక్టర్ లీజుకు తీసుకొని నిర్మిస్తున్నాడన్నారు. ఆ ఇంటి సజ్జ కూలిపోవడంపై దుష్ప్రచారం చేయడం సరికాదన్నారు. వీటపై క్వాలిటీ కంట్రోల్ డీఈతో మరోసారి తనిఖీలు నిర్వహించి ఉన్నతాధికారులకు నివేదికలు సమర్పిస్తామన్నారు. జగనన్న లేఔట్లలో పేజ్–1 కింద లబ్ధిదారులే సొంతంగా ఇల్లు నిర్మించుకోవడం, పేజ్–2 ప్రభుత్వం అందించే సామగ్రితో ఇల్లు కట్టుకోవడం, పేజ్–3 ప్రభుత్వం ఎంపికచేసిన కాంట్రాక్టర్ తో నిర్మించి ఇవ్వనున్నట్లు తెలిపారు. సమగ్ర విచారణ పూర్తయ్యాక కాంట్రాక్టర్ పైనా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ పర్యటనలో అధికారుల బృందం పాల్గొన్నారు.



కూలిన ఇంటిని పరిశీలిస్తున్న అధికారులు

# ఉరవకొండలో టీడీపీ నీచ రాజకీయాలు

**ఉరవకొండ:** నియోజకవర్గంలో టీడీపీ ఉనికి ప్రశ్నార్థకంగా మారడంతో ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్, ఆయన సోదరుడు పయ్యావుల శ్రీనివాసులు నీచ రాజకీయాలకు తెరలేపారు. ప్రజలు టీడీపీని ఆదరించే పరిస్థితి లేకపోవడంతో తమ పార్టీలో పెద్ద ఎత్తున చేరుతున్నట్లు ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారు. ఒక వైపు వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త వై.విశ్వేశ్వరరెడ్డి, పార్టీ యువజన విభాగం జోనల్ ఇన్‌చార్జ్ యువనేత వై.ప్రణయ్‌రెడ్డి సమక్షంలో పెద్ద ఎత్తున టీడీపీ నేతలు ఆపార్టీను వదిలి వైఎస్సార్‌సీపీలోకి చేరుతున్నారు. దీంతో పయ్యావుల సోదరులు దీన్ని జీర్ణించుకోలేక పోతున్నారు. దీంతో నియోజకవర్గంలో తమ ఉనికిని చాటుకోవడానికి టీడీపీ పార్టీ సానుభూతి పరులనే తిరిగి టీడీపీలోకి చేరుతున్నట్లు వారికి కండువాలు వేసి ఫొటోలకు ఫోజులు ఇస్తున్నారు. తాజాగా మండల పరిధిలోని వెలిగొండకు చెందిన పలువురు 2018లో ఎమ్మెల్యే కేశవ్ సమక్షంలో టీడీపీలోకి చేరగా, తిరిగి ఆయన సోదరుడు పయ్యావుల శ్రీనివాసులు సమక్షంలో అప్పట్లో చేరిన వారు మొత్తం అందరు తిరిగి పార్టీలో చేరినట్లు కండువాలు కప్పుకున్నారు.

# వలంటీర్లకు నియామక పత్రాలు అందజేత

**బెళుగుప్ప:** మండలంలోని ఆవులెన్న, బెళుగుప్ప సచివాలయాల పరిధిలో తొలగించిన ఐదుగురు వలంటీర్లను తిరిగి విధుల్లోకి తీసుకున్నారు. శుక్రవారం ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ పెద్దన్న, రాష్ట్ర నాయకులు త్రిలోక్‌రెడ్డి, పార్టీ బీసీ సెల్ మండల నాయకులు పురుషోత్తంరాజు వలంటీర్లు పవిత్ర, లింగన్న, అనిత, వెంకటేశులు, ఎర్రెమ్మకు నియామక పత్రాలు అందించారు. కార్యక్రమంలో ఈఓఆర్డీ మాధవ రెడ్డి, ఏఓ దామోదర్, ఎఫ్ఏ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## క్లుప్తంగా

### రేషన్ సక్రమంగా అందించండి



లబ్ధిదారులకు రేషన్ సరుకులు పంపిణీ చేస్తున్న ఆర్డీఓ డాక్టర్ రాణీ సుస్మిత

**కళ్యాణదుర్గం:** ప్రభుత్వం పేదలకు అందించే రేషన్ సరుకులను సక్రమంగా అందించాలని రేషన్ డీలర్లు, ఎండీయూ ఆపరేటర్లను కళ్యాణదుర్గం ఆర్డీఓ డాక్టర్ రాణీసుస్మిత ఆదేశించారు. శుక్రవారం పట్టణంలోని స్థానిక రెవెన్యూ కాలనీలో ఆర్డీఓ రేషన్ పంపిణీపై ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పేదలకు అందిస్తున్న నిత్యావసర సరుకుల పంపిణీపై ఆరా తీశారు. కార్యక్రమంలో సివిల్ సప్లయ్ డిప్యూటీ తహసీల్దార్ శ్యామ్, వీఆర్వో అన్నపూర్ణ పాల్గొన్నారు.

**రాగి పిండి పంపిణీ**

**శెట్టూరు:** ప్రభుత్వ చౌక డిపోల నుంచి రాయితీతో సరఫరా చేసిన రాగిపిండిని లబ్ధిదారులకు ఎంపీపీ లక్ష్మీదేవి చేతులమీదుగా కార్డుదారులకు శుక్రవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో డీటీ మహేశ్వరరెడ్డి, సీహెచ్ డీటీ విజయలక్ష్మి, వైఎస్సార్‌సీపీ మాజీ సర్పంచ్ బొమ్మజ్జి రమేష్, మాజీ వైస్ సర్పంచ్ పోస్ట్ రామకృష్ణ, లబ్ధిదారులు పాల్గొన్నారు.

### జగనన్నను మరోసారి ఆశీర్వదించండి



ఇంటింటా ప్రచారం చేస్తున్న నాయకులు

**బొమ్మనహాళ్:** జగనన్నను మరోసారి ఆశీర్వదించాలని వైఎస్సార్‌సీపీ యువ నాయకుడు మెట్టు విశ్వనాథ్‌రెడ్డి ప్రజలను కోరారు. శుక్రవారం మండలంలోని ఏలంజి, కానాపురం, కొత్తూరు, మైలాపురం, కొలగానహళ్లి గ్రామాల్లో వైఎస్సార్‌సీపీని భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో మాజీ మండల కన్వీనర్ ఈశ్వరరెడ్డి , ఎంపీటీసీ తిమ్మప్ప, వైస్ ఎంపీపీ రమేష్, నాయకులు , ఎంసీహెచ్ రాజ్‌కుమార్, ప్రసాద్‌రెడ్డి, విశ్వనాథ్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, కోటేశ్వరరెడ్డి, అంజనేయులు, వెంకటేశులు, తిప్పయ్య, సురేష్ స్వామి, లక్ష్మీనారాయణ, జయరామ్‌రెడ్డి, బుజ్జి, లింగన్న, అనంతరాజు, రాజప్ప, నుంకేష్ తదితరులు పాల్గొన్నారు.

### అర్థమయ్యే రీతిలో బోధించాలి

**కూడేరు:** విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన ఉండాలని ఎంఈఓ –2 సాయికృష్ణ ఉపాధ్యాయులకు సూచించారు. శుక్రవారం ఆయన కమ్మూరులోని ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేశారు. ఆయన పిల్లలు, ఉపాధ్యాయుల హాజరు రిజిష్టర్లను పరిశీలించారు. మధ్యాహ్న భోజన నాణ్యతను చూశారు.

### పరిసరాల శుభ్రతతో ఆరోగ్యం

**బొమ్మనహాళ్:** గ్రామాల్లో పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని శ్రీధరఘట్ట పీహెచ్‌సీ వైద్యాధికారిణి గీతాభార్గవి సూచించారు. శుక్రవారం మండలంలోని లింగదహాళ్‌లో సీజనల్ వ్యాధులపై, దోమలు ప్రబలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విద్యార్థులతో కలిసి వైద్యసిబ్బంది అవగాహన ర్యాలీ చేశారు.

### షుగర్, హిమోగ్లోబిన్ పరీక్షలు

**కూడేరు:** ప్రతి గర్భిణీకి రక్తంలో హిమోగ్లోబిన్ శాతం 10 గ్రాములు కంటే ఎక్కువ ఉండాలని, లేదంటే రక్త హీనత ఏర్పడి ప్రసవం కష్టమవుతుందని వైద్యాధికారిణి సౌమ్యా రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం కూడేరులోని పీహెచ్‌సీలో ఇప్పేరు, మరుట్ల, కొర్రకోడు పంచాయతీలకు చెందిన గర్భిణులకు వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ల్యాబ్ టెక్నీషియన్ వేణుగోపాల్ గర్భిణులకు షుగర్, హిమోగ్లోబిన్ పరీక్షలు చేశారు.

### 'నేనే డప్పు' కవికి సాహితీ వైద్యరత్న పురస్కారం

**కళ్యాణదుర్గం:** బెళుగుప్ప మండలం గంగవరానికి చెందిన డాక్టర్ హెచ్.హనుమంతరాయుడికి అరుదైన పురస్కారం లభించింది. అంతర్జాతీయ సాహితీ సంస్థ 'జాషువా సాహిత్య కళా పరిషత్, ఫౌండర్ చైర్మన్ డాక్టర్ పెద్దిటి యోహాను ఆధ్వర్యంలో పద్మశ్రీ ఆచార్య కొనకలూరి ఇనాక్ చేతుల మీదుగా ఈనెల 3న హైదరాబాద్ రవీంద్రభారతిలో పురస్కారం అందజేయనున్నారు. శుక్రవారం మహాబోధి సాహిత్య వేదిక కృష్ణమూర్తి తెలియజేశారు.

**నేడు ఇంటర్వ్యూలు**

**రాయదుర్గంటౌన్:** రాయదుర్గం పురపాలక సంఘం సచివాలయాల పరిధిలోని వివిధ వార్డుల్లో ఖాళీగా ఉన్న పోస్టులకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు శనివారం ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ కిశోర్ తెలిపారు. పట్టణంలోని 2,6,8,9,12,15వ సచివాలయాల పరిధిలోని 4,10,12,14,21,27 వార్డుల్లో ఖాళీగా ఉన్న 10 పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు.

**పోలియో నిర్మూలనకు కృషి చేద్దాం**

**కూడేరు/బొమ్మనహాళ్:** పోలియో నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కమ్మూరు సర్పంచ్ చిన్న రంగారెడ్డి, సీహెచ్‌ఓ జయ పిలుపునిచ్చారు. శుక్రవారం కమ్మూరులోవిద్యార్థులు,ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది పల్స్ పోలియోపై ర్యాలీ చేశారు. ఎంఈఓ–2 సాయికృష్ణ, ఏఎన్ఎం మాధవి పాల్గొన్నారు. **బొమ్మనహాళ్:** మండలంలోని ఉద్దేహాళ్‌లో ఈనెల 3న నిర్వహించబోవు పల్స్ పోలియో కార్యక్రమంపై వైద్యాధికారులు శ్రీలక్ష్మి, మల్లీశ్వరి ఆధ్వర్యంలో ర్యాలీ చేశారు. సీహెచ్‌ఓ నాగమణి, ఆరోగ్య కార్యకర్తలు గోవర్ధన, జైనాబీ, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

**గ్రామీణ యువత క్రీడల్లో రాణించాలి**

**ఉరవకొండ:** గ్రామీణ యువత క్రీడల్లో రాణించి, జాతీయ స్థాయికి ఎదగాలని వైఎస్సార్‌సీపీ నాయకుడు నారాయణప్ప, నియోజకవర్గ ఇంటర్నేషనల్ హ్యూమాన్‌రైట్స్ అధ్యక్షుడు టైలర్ లాలుసాబ్ అన్నారు. శుక్రవారం చాబాలలో క్రీడాకారులకు వాలీబాల్ కిట్లు అందించారు.

## సంక్షిప్త సమాచారం

**దరఖాస్తుల ఆహ్వానం**

**ఉరవకొండ:** చిన్నముష్టూరు వద్దనున్న ఆదర్శ పాఠశాలలో 2024–25 విద్యాసంవత్సరం ఆరో తరగతిలో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ప్రశస్తకుమారి శుక్రవారం తెలిపారు. ఆన్‌లైన్‌లో ఈనెల 31లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు.

**జాతీయ సమైక్యత శిబిరంలో శిరీష ప్రతిభ**

**ఉరవకొండ:** కర్ణాటక రాష్ట్రంలోని ఖాన్‌పూర్ జిల్లా బెలగావిలో నిర్వహించిన జాతీయ సమైఖ్యత శిబిరంలో ఉరవకొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థిని కమ్మర శిరీష ప్రతిభ కనబరిచింది. శుక్రవారం స్థానిక కళాశాలలో ప్రిన్సిపాల్ రామకృష్ణ ఆధ్వర్యంలో విద్యార్థినిని సత్కరించారు.

**గాయపడిన యువకుడి మృతి**

**కళ్యాణదుర్గం రూరల్:** పాలవాయి గ్రామానికి చెందిన రామాంజనేయులు (34) కర్నూలు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు. బుధవారం సాయంత్రం ఇతను ఇంటి నిర్మాణం పనులు చేస్తూ కిందపడి గాయపడ్డాడు. కర్నూలులో చికిత్స పొందుతూ గురువారం అర్ధరాత్రి మృతిచెందాడు. మృతుడికి భార్య మారెక్క, కూతురు తులసి ఉన్నారు.

**సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై దృష్టి**

**బెళుగుప్ప:** మండలంలోని సమస్యాత్మక పోలింగ్‌కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించామని ఉరవకొండ రూరల్ సీఐ ప్రవీణ్‌కుమార్ తెలిపారు. శుక్రవారం మండలంలోని తగ్గుపర్తి, వెంకటాద్రిపల్లి, శీర్పి, బెళుగుప్ప, రామసాగరం, దుద్దేకుంట, బెళుగుప్ప తండా తదితర పోలింగ్ కేంద్రాలను ఎస్ఐ శివ, ఏఎస్ఐ రామదాసుతో కలిసి సీఐ పరిశీలించారు.

**సజావుగా ఇంటర్ పరీక్షలు**

**రాయదుర్గంటౌన్:** పట్టణంలో ఇంటర్మీడియెట్ పరీక్ష మొదటిరోజు శుక్రవారం సజావుగా పూర్తయ్యింది. మొదటి రోజు 1,192 మంది విద్యార్థులు పరీక్షలు రాయాల్సి ఉండగా, 40 మంది గైర్హాజరయ్యారు. స్క్వాడ్ టీమ్ హెడ్ రమణకుమార్ పట్టణంలోని మూడు కేంద్రాలను పరిశీలించారు.

**ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు ప్రారంభం**

**ఉరవకొండ:** ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. 382 మంది హాజరుకావాల్సి ఉండగా, 21 మంది గైర్హాజరయ్యారు. బాలికల జూనియర్ కళాశాల కేంద్రంలో 333 మందికి గాను 19 మంది గైర్హాజర్యారు.

**బొమ్మనహాళ్:** మొదటి రోజు ఇంటర్ పరీక్షకు 287 మంది హాజరు కావాల్సి ఉండగా 24 మంది గైరాజరయ్యారని ప్రిన్సిపాల్ ఆంజనేయులు, డిపార్ట్‌మెంటల్ అధికారి వెంకటేశులు తెలిపారు.

**డ్రిప్ పైపుల కట్టలకు నిప్పు**

**బెళుగుప్ప:** శ్రీరంగాపురానికి చెందిన రైతు పాండురంగారెడ్డికి చెందిన డ్రిప్ పైపుల కట్టలు కాలిపోయాయి. దీంతో రూ.2 లక్షలు నష్టపోయినట్లు బాధితుడు ఫిర్యాదు చేసినట్లు సీఐ ప్రవీణ్‌కుమార్, ఎస్ఐ శివ శుక్రవారం తెలిపారు.

**ఆరోగ్య సురక్ష వరం**

**శెట్టూరు:** చెర్లోపల్లిల్లో జగనన్న ఆరోగ్య సురక్ష–2 ను నిర్వహించారు. జెడ్పీటీసీ మంజునాథ, సర్పంచులు సత్యనారాయణ రెడ్డి, విరుపాక్షి పాల్గొన్నారు. **గుమ్మఘట్ట:** భూపసముద్రంలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో 431 మందికి వైద్య పరీక్షలు చేసినట్లు పీహెచ్‌సీ వైద్యుడు రమేష్ తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ అనిల్‌కుమార్, సీహెచ్‌ఓ మురళీధర్, సూపర్‌వైజర్లు, ఏఎన్ఎంలు, ఎంఎల్‌హెచ్‌పీలు పాల్గొన్నారు.

**ఆస్తి పన్ను బకాయిదారులకు బంపర్ ఆఫర్**

**రాయదుర్గంటౌన్:** మున్సిపాలిటీ పరిధిలో ఆస్తి పన్ను బకాయిదారులకు రాష్ట్ర ప్రభుత్వం బంపర్ ఆఫర్ ప్రకటించింది. పెండింగ్‌తోపాటు రెగ్యులర్‌గా ఆస్తి పన్ను చెల్లించే వారికి వంద శాతం వడ్డీ రాయితీ ప్రకటించింది. 2023–24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఆస్తి పన్ను బకాయిని చెల్లిస్తే వన్‌టైం సెటిల్‌మెంట్ కింద వంద శాతం వడ్డీ రాయితీ పొందొచ్చని అధికారులు తెలిపారు. ఈ మేరకు ప్రభుత్వం ఉత్వర్వులు జారీ చేసినట్లు చెప్పారు. ఆస్తి పన్ను చెల్లింపుల్లో మాత్రమే వడ్డీ మినహాయింపు ఉంటుందన్నారు. బకాయి అసలును ఈ నెల 31లోపు చెల్లించిన వారికే వడ్డీ మినహాయింపు లభిస్తుందన్నారు. మున్సిపల్ కమిషనర్ కిశోర్ మాట్లాడుతూ ఆస్తి, నీటి పన్ను బకాయి ఉన్న యజమానులు సకాలంలో పన్ను చెల్లించి సహకరించాలని మున్సిపల్ కిశోర్ కోరారు. లేనిపక్షంలో రెడ్ నోటీసులు జారీ చేసి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మున్సిపాలిటీలో మొత్తం డిమాండ్ రూ.3.52 కోట్ల ఆస్తి పన్ను వసూలు చేయాల్సి ఉండగా, ఇప్పటి దాకా రూ.2.19 కోట్లు వసూలు చేసినట్లు చెప్పారు.